జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com



# చలి.. చంపేస్తోంది!

* రోజురోజుకు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు
* సిక్కోలులో 17 డిగ్రీలు లోపే
* శ్వాసకోశ, జలుబు, దగ్గుతో బాధపడుతున్న జిల్లావాసులు
* కిటకిటలాడుతున్న ఆసుపత్రులు






**శ్రీకాకుళం, నవంబర్ 15 (వార్త):** సిక్కోలులో రోజురోజుకూ రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నారు. 17 డిగ్రీల కన్నా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలికి జిల్లావాసులు వణికిపోతున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచే చలి ప్రారంభమవుతోంది. ఉదయం ఎనిమిది గంటల వరకూ ప్రజలు బయటకు రావడానికి అవస్థలు పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజుల నుంచి చలి తీవ్రత పెరగడంతో జిల్లావాసులు శ్వాసకోశ, జలుబు, దగ్గు, జ్వరంతో మంచం పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ప్రతి ఇంటికొకరు ప్రస్తుతం జలుబు, దగ్గు లక్షణాలతో బాధపడుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం వరి కోతలు ప్రారంభమయ్యాయి. దీంతో రైతులు వణుకుతూనే పొలం పనుల్లో నిమగ్నమవుతున్నారు. విద్యార్థులు ఉదయం పూట విద్యాసంస్థలకు వెళ్లేందుకు అవస్థలకు గురవుతున్నారు. ఈనెల 19న తుఫాన్ ఉండడంతో 17, 18 తేదీల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖాధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. వర్షాలు పడితే మళ్లీ చలి పంజా విసురుతుందని పలువురు భావిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లావాసులు కోరుతున్నారు.




# వైద్యులు కావలెను

* కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత * చికిత్స కోసం బారులు దీరుతున్న రోగులు * సకాలంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న గిరిజనులు * పట్టించుకోని వైద్యఆరోగ్యశాఖ, ప్రజాప్రతినిధులు

**కొత్తూరు, నవంబరు 15 (వార్త):** కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. సీజనల్ వ్యాధులతో వందల మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు. వైద్యులు, సిబ్బంది లేక గంటల తరబడి నిరీక్షించాల్సివస్తోంది. కొందరు పడిగాపులు కాయలేక ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లిపోతున్నారు. ఆసుపత్రిలో కనీస వైద్య సేవలు అందించడానికి కూడా సిబ్బంది లేకపోవడంతో ఉన్న సిబ్బందిపై పనిభారం పెరుగుతోంది. ఆసుపత్రిలో అత్యంత కీలకమైన గైనకాలజిస్ట్ పోస్టు ఖాళీగా ఉంది. గర్భిణులు,



బాలింతలకు సరైన వైద్య సలహా, చికిత్స అందడం లేదు. అత్యవసర ప్రసవాల కోసం మహిళలు ప్రాణాలను పణంగా పెట్టి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అలాగే ఎనస్తీషియన్ కూడా లేకపోవడంతో ఆపరేషన్ల సమయంలో వైద్యులు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అత్యవసర శస్త్రచికిత్సలు నిలిచిపోతున్నాయి. ఇటువంటి కేసులను వైద్యులు రెఫర్ చేసేస్తున్నారు. కొందరు ఈవిషయాన్ని ఆసుపత్రి కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వైద్యఆరోగ్యశాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వైద్యులను నియమించడం లేదు. ఇకనైనా ఎమ్మెల్యే స్పందించి ఆసుపత్రిలో వైద్యుల కొరత ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని మండలవాసులు కోరుతున్నారు.

# పలాస మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసులు

**పలాస, నవంబరు15(వార్త):** పలాస మున్సిపల్ కమిషనర్‌గా ఐ.శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. పొన్నూరు మున్సిపాలిటీలో శానిటేషన్ ఇన్స్పెక్టర్‌గా ఉన్న శ్రీనివాసులు పదోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు. పలాస కాశీబుగ్గ కమిషనర్ రామారావు విజయనగరంలోని మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన శ్రీని వాసులను పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు పుష్పగుచ్ఛం అందజేసి అభి నందనలు తెలిపారు. అలాగే పలాస మున్సిపల్ కార్యాలయం ఉద్యోగులు డీఈ కనకరాజు, అన్ని విభాగాల ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలాస మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చేందుకు అధికారుల సహకారంతో ముందుకు వెళ్తారని హామీ ఇచ్చారు. పలాస మున్సిపాలిటీలో సిబ్బంది కొరత ఉందని తన దృష్టికి వచ్చిందని, పరిష్కరించేందుకు ఇప్పటినుంచి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు.



# క్రమశిక్షణ, సమర్థతతో పని చేయాలి

* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
* కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్ష

**శ్రీకాకుళం, నవంబరు 15(వార్త):** కేసుల విచారణలో కోర్టు సంబంధిత వ్యవహారాలు వేగవం తం, కేసుల ఛార్జ్ షీట్స్ దాఖలో లోపాలు లేకుండా చూడడం, నిందితుల హాజరు, సమన్లు, వారెంట్ల అమలు వంటి అంశాలపై జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి శనివారం సాయంత్రం కోర్టు కానిస్టేబుళ్లతో సమీ క్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్ణీత సమయంలో ముఖ్యమైన కేసుల ఛార్జ్ షీట్‌లను కోర్టులో దాఖలు చేయాలన్నారు. కేసుల విచారణ సమయంలో సాక్షులు హాజరు పరచడం, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం ముఖ్యమన్నారు. శిక్షల శాతం పెరిగేలా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయా లని, కేసుల రికార్డులను సక్రమంగా నిర్వహించడం కోర్టు కానిస్టేబుల్ బాధ్యత అని తెలిపారు. రిఫర్ కేసు లపై ప్రత్యేక దృష్టి సారించి, కోర్టు ప్రక్రియలు సకా లంలో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.సమన్లు, వారెంట్ల అమల్లో ఆలస్యం జరగకుండా, నిందితుల కోర్టు హాజరు విషయంలో క్రమశిక్షణ, సమర్థతతో వ్యవహరించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీసీ ఆర్‌బీ సీఐ శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్, హెడ్ కాని స్టేబుల్, ఏఎస్సైలు పాల్గొన్నారు.





# స్నానానికి వెళ్లి.. కానరాని లోకాలకు..

* రుషికుద్ద గ్రామంలో ఇంటర్ విద్యార్థి మృతి * గ్రామంలో తీవ్ర విషాదం





**సోంపేట, నవంబరు 15(వార్త):** సరదాగా స్నేహితులతో కలసి చెరువులో స్నానానికి వెళ్లిన కొడుకు ఇంటికి వస్తాడని తల్లిదండ్రులు భావించారు. కానీ అందుకు భిన్నంగా ఆ కుటుంబం ఆశలు చిదిమేస్తూ ఒక్కగాకొక్క కొడుకును చెరువు మింగేసింది. ఈ వార్త ఆ కుటుంబాన్ని విషాదంలో ముంచేసింది. కొడుకు ఇక లేడన్న విషయం తెలిసిన తల్లిదండ్రులు, చెల్లెలు గుండెలవిసేలా ఏడ్చిన తీరు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే.. సోంపేట మండలం రుషికుద్ద గ్రామానికి చెందిన బొడ్డు ధర్మారావు, లక్ష్మిల తొలి సంతానం హర్ష (16) ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. శనివారం గ్రామంలో మరో ఇద్దరు స్నేహితులతో కలసి చాకలి చెరువులో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లాడు. హర్ష చెరువులో మునిగి పోయినట్టు ఇద్దరు స్నేహితులు గ్రామస్తులకు తెలియజేశారు. చెరువు వద్దకు చేరుకున్న గ్రామస్థులు, కుటుంబీకులు పోలీస్, అగ్నిమాపక అధికార్లకు సమాచారం ఇవ్వడంతో సోంపేట ఫైర్ అధికారి సూర్యారావు సిబ్బందితో హుటాహుటిన చేరుకొని చెరువులో ఎయిర్ జాకెట్లు, రబ్బర్ ట్యూబ్ లతో గాలింపు చేపట్టారు. మరోవైపు నాటు పడవ కూడా ఉపయోగించి వెతకడంతో ఎట్టకేలకు హర్ష మృతదేహం లభించింది. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. హర్ష చెల్లెలు హారిక అన్నయ్య అంటూ రోదించిన తీరు కంటతడిపెట్టించింది. పోలీసులు హర్ష మృతదేహాన్ని సోంపేట ఆసుపత్రికి పోస్టుమార్టంకి తరలించి, ఆ తర్వాత కుటుంబీకులకు అందజేశారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## విద్యార్థినికి ఆర్థిక సాయం

**మందస, నవంబరు 15(వార్త):** కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ విద్యార్థినికి ప్రధానోపాధ్యాయుడు నగిరి తారకేశ్వరరావు, పొత్తంగి-సిరిపురం పాఠశాల ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందజేసి, తన ఉదారతను చాటుకున్నారు. పొత్తంగి-సిరిపురం జల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పొత్తంగి-సిరిపురం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఝాన్సీనాయక్ గత కొంత కాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం 23వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించి, తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మరింత మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి ఆమెను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దువ్వ వైకుంఠరావు, ఎస్.జగన్నాధరావు, సింహాచలపతి, ఎస్.కామేశ్వరరావు, రవికుమార్ పాడి, ఎస్.సోమనాథం, డి.మోహనరావు, ఎ.ఈశ్వరరావు, ఐ.తనూజ, కె.హరిత, రష్మి పైకాని, ఎస్.విజయ, ఎస్.ఢిల్లీ, ఎస్.నారాయణరావు, కృష్ణారావు, డి.వేణుగోపాల్, బి.చక్రధరుడు, శశి పైకాని, బృందావన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# హరిపురంలో రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలు

*** గోకర్ణ పురం సంతోష్ జట్టుకు ప్రథమ స్థానం * కోచింగ్ సెంటర్లు సపోర్టుతో విజయం * ప్రశ్నాపత్రాలు విడుదల చేసిన ఎస్ఐ కృష్ణప్రసాద్**



**మందస, నవంబరు 15(వార్త):** మందస మండలంలోని హరిపురంలో శిక్షణ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 30జట్లు పాల్గొన్నాయని కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు కొర్రాయి రమేష్, దుంపల వినయ్ చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందస సబ్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ ప్రసాద్ హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు కోచింగ్ సెంటర్లు ఒక సపోర్టుగా నిలుస్తాయని, తద్వారా విజయం సాధించడానికి వారికి మార్గం సుగమం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు దాసరి ఈశ్వరరావు మాట్లాడుతూ శిక్షణ కోచింగ్ సెంటర్ విద్యార్థులుకి విజయనగరం, శ్రీకాకుళం నుండి స్టేట్ ఫేమ్ ఫాకల్టీతో నాణ్యమైన బోధన అందిస్తున్నారని, అతి తక్కువ కాలంలోనే వివిధ రంగాలలో ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దిన సంస్థ శిక్షణ అని కొనియాడారు. మొదటగా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి అందులో మొదటి పది టీములకు మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన గోకర్ణ పురం సంతోష్ జట్టు ప్రథమ స్థానం సాధించి, 11,000 రూపాయలు నగదు బహుమతిని ఉపాధ్యాయుడు దాసరి ఈశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. ద్వితీయ స్థానాన్ని నెల్లిమర్ల జట్టు కైవసం చేసుకోగా, వీరికి అరోమా కేఫ్ మణి, సంతు 7,000 రూపాయల నగదు బహుమతి అందజేశారు. తృతీయ స్థానాన్ని విజయనగరం జట్టు కైవసం చేసుకోగా, శిక్షణ సంస్థ విద్యార్థి పిన్నింటి సోమేశ్వరరావు 5,000 రూపాయలను బహుమతి అందించారు. శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాసరి ఈశ్వరరావు, కొర్రాయి రమేష్, కొర్రాయి సాయి, కొర్రాయి పోలారావు, అనూష, సాయి, డిల్లీ, రేవతిపతిలతో పాటు 15 యూనిట్ల రక్తం దానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బత్తుల మురళి, ధర్మారావు, శిక్షణ సంస్థ విద్యార్థులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### నేడు జిల్లాస్థాయి ఒడియా మీడియం

## మోడల్ నవోదయ పరీక్ష

*** విజయవంతం చేయాలని యూటీఎఫ్ పిలుపు**



**మందస, నవంబరు 15(వార్త):** ఒడియా మీడియంలో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు యూటీఎఫ్ మందస శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మోడల్ నవోదయ పరీక్షను నవంబర్ 16న(ఆదివారం) నాడు మందసలో నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీష్ బడిత్య, దాసరి ఈశ్వరరావు పిలుపునిచ్చారు. మందసలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లండ బాబురావు తెలిపారు. ఈ సదావకాశాన్ని జిల్లాలో గల వివిధ మండలాల ఒడియా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పూర్వపు జిల్లా కార్యదర్శి రాజన పరమేశ్వరరావు తెలియజేశారు. పాల్గొనే విద్యార్థులు 9010441414, 9133772634 అనే ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మండల యూటీఎఫ్ సహాధ్యక్షుడు ప్రియాంక మహారాణా, పూర్వపు మండల గౌరవ అధ్యక్షుడు జయరామాలి, మండల పూర్వపు అధ్యక్షుడు పిన్నింటి కొండలరావు, ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్ మహారాణా, యూటీఎఫ్ సీనియర్ కార్యకర్తలు అరుణ్ కుమార్ పాడి, ప్రవీణ్ ప్రధానో, ఉమాభిస్వాల్, పాలిన సాయికుమార్, ఖగేష్ కంసు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం-రాజ్యాంగ వ్యవస్థల కాషాయికరణపై నేడు రాష్ట్ర సదస్సు

**మందస, నవంబరు 15(వార్త):** మందస మండలంలోని హరిపురంలో గల మార్పు గ్రంథాలయం ప్రాంగణంలో కులనిర్మూలనా పోరాట సమితి ఆధ్వర్యంలో 'భారతరాజ్యాంగాన్ని కాపాడుకుందాం' కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కేఎన్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కృష్ణయ్య మాట్లాడుతూ శ్రీకాకుళం అంబేద్కర్ విజ్ఞాన మందిరం వద్ద ఈనెల 16న జరుగు రాష్ట్ర సదస్సులో భారత రాజ్యాంగం-రాజ్యాంగ వ్యవస్థల కాషాయికరణ అనే అంశంపై ఆంధ్రయూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.డి.ఏ.పాల్, కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడుతారన్నారు. భారత రాజ్యాంగం ప్రతిపదించిన రాజ్యాంగ వ్యవస్థలు ఆర్ఎస్సెస్ అధీనంలో ఉండడం వల్లే అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిని అగౌరపరచడం వంటి చర్యలు రాజ్యాంగ వ్యవస్థల్లో ఆర్ఎస్సెస్ చొరబాటు అర్థం చేసుకోవచ్చన్నారు. ఆర్ఎస్సెస్ చెప్పుచేతల్లో పాలన విభాగలన్నీ ఉండడం వల్ల వారికి నచ్చిన అంబానీ, ఆధానిలకు ప్రకృతి వనరులను కట్టబెట్టి అడవిమీద ఆధారపడిన ఆదివాసీలను నిర్వాసితులను చేస్తూ అడవికి దూరం చేస్తున్నారన్నారు. సదస్సుకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు, దళిత సంఘాల ప్రతినిధులు, ప్రగతిశీల విద్యార్థులు, హక్కుల సంఘం ప్రతినిధులు, అభ్యుదయవాదులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీటీఫ్ నాయకుడు కోత ధర్మారావు, రైతు నాయకుడు హేమరావు చౌదరి, పుచ్చ దుర్యోధన, కొర్నాన గంగారావు, నల్ల హడ్డి, మురిపింటి గంగయ్య, ధర్మారావు, సోమనాథం తదితరులు పాల్గొన్నారు.



## మందసలో పోష్ యాక్ట్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు



**మందస, నవంబరు 15(వార్త):** మందస పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశమందిరంలో మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, సోంపేట ఆరవ అదనపు జిల్లా జడ్జి కోడూరు కిషోర్ బాబు పోష్ యాక్ట్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ చట్టం ప్రివెన్సన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్మెంట్ ఎట్ వర్క్ ప్లేస్(పోష్) యాక్ట్ పై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ పై చట్టాన్ని 2013లో అమలులోకి తీసుకొచ్చారని తెలియజేశారు. పని చేసే చోట ఆడవారిని లైంగిక వేధింపులకు గురి చేయకూడదని, గురిచేసిన వారికి కఠినమైన శిక్షలు తప్పవన్నారు. ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయినచో వారు భయపడి వెనుకంజ వేయకుండా, ముందుకు వచ్చి వారిపై కంప్లైంట్ ఇవ్వాలని, దాని ద్వారానే కఠినమైన శిక్ష విధించగలరని తెలిపారు. కార్యక్రమంలో సోంపేట అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.ఎస్.సైలేందర్, అడ్వకేట్ వై.కృష్ణమోహన్, మందస తహసీల్దార్ ఎం.శ్రీకాంత్, మందస ఎస్సై కె.కృష్ణ ప్రసాద్, ఎంపీడీఓ వై.వెంకటరమణ, ఎంపీడీవో, సీడీపీఓ పి.అరుణ, లీగల్ కం ప్రొబిషన్ ఆఫీసర్ డీసీపీయు టి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకోండి



**మందస, నవంబరు 15(వార్త):** మందస మండలంలోని సాగునీటి వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ మందస మండల అధ్యక్షుడు కుప్పాయి గోపాలరావు అన్నారు. జల వనరుల శాఖ మందస అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.వి.శ్రీనివాసరావును కలిసి, మండలంలో ఉన్న వివిధ జలాశయాల పరిస్థితి, వాటి అభివృద్ధిపై చర్చించారు. కళింగదళ్ రిజర్వాయర్ నుండి సుమారు 3,500ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఎడమ, కుడి కాలువలలో పునరుద్ధించవలసిన పనులను సమీక్షించి, వాటి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అదే విధంగా మండలంలోని వివిధ సాగునీటి వనరులను బాగు చేసి, రైతులకి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుప్పాయి గోపాలరావుతో పాటు మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి వాసు, జనసేన నాయకులు సవర విశ్వనాథ్, సవర దుర్యోధన, స్థానిక రైతులు ఉన్నారు.

## స్టీల్ వాటర్ బాటిల్స్ 'లయన్స్ క్లబ్' వితరణ



**మందస, నవంబరు 15(వార్త):** మందస మండలంలోని కొండలోగాం ఎంపీపీ పాఠశాలలో పలాస లయన్స్ క్లబ్ ప్రతినిధులు 60మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామంలో విద్య, వైద్య సదుపాయాలతో పాటు మొక్కలు పెంచడం, ఉచిత వైద్య శిబిరాలను, విద్యార్థులకు ఉన్నత చదువులకు ప్రోత్సాహిస్తామన్నారు. గిరిజన విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేయడంతో గిరిజనులు లయన్స్ క్లబ్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెప్పల కృష్ణమూర్తి, తమ్మినాన మాధవరావు, హెచ్.వై.దొర, సిందిరి మధు, నెమలిపురి నారాయణరావు, పాఠశాల హెచ్ఎం జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు ఆంజనేయులు, ఉదయ్ కిరణ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మందస గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

*** గ్రంథాలయాలు భావితరాలకు మార్గదర్శకాలు**
*** గ్రంథాలయాల వారోత్సవాల్లో వక్తలు**

**మందస, నవంబరు 15(వార్త):** మందస శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో సూర్యోదయ స్కూల్ విద్యార్థులతో కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా స్కూల్ తెలుగు టీచర్ వెంకటేశ్ పిల్లలకు పుస్తకాల ప్రాధాన్యతను వివరించారు. అంతకు ముందు గ్రంథాలయాలు భావి తరాలకు మార్గనిర్ధేశకాలని మందస గ్రంథాలయం లైబ్రేరియన్ జె.విజయలక్ష్మి, మేజరు పంచాయతీ మందస సర్పంచ్ ప్రతినిధి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, సూర్యోదయ స్కూల్ డైరెక్టర్ మోణంగి నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీశ్రీ చెప్పినట్టు చిరిగిన చొక్కానైన తొడుక్కో. మంచి పుస్తకాన్ని కొనుక్కో అనే పదాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మనిషికి పుస్తక పఠనం అవసరమని, దీంతో విజ్ఞానం సముపార్జన చేయవచ్చున్నారు. గ్రంథాలయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే ప్రతీ ఒక్కరికీ వినియోగపడతాయన్నారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనకావించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మందస గ్రంథాలయం లైబ్రేరియన్ జె.విజయలక్ష్మి, శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు , పంచాయతీ బిల్ కలెక్టర్ కులదీప్, గ్రామ పెద్దలు, స్కూల్ తెలుగు టీచర్ వెంకటేశ్వరరావు, వాసుదేవ్, విద్యార్థిని, విద్యార్థులు గ్రామ పెద్దలు, గ్రంథాలయ సహాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమాలన్ని గ్రంథాలయ అధికారి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.





## ప్రతిపాదనలు తయారు చేయండి

**మెలియాపుట్టి, నవంబరు 15 (వార్త):** మెలియాపుట్టి మండల కేంద్రంలోనున్న స్థానిక గ్రంథాలయంలో మరమ్మతులకు గురై ఉన్న వాటిని గుర్తించి వాటికి ఎస్టిమేట్లు తయారు చేయాలని స్థానిక ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా ఆదేశించారు. స్థానిక మెలియాపుట్టి మండల కేంద్రంలోనున్న గల శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం గ్రంథాలయ అధికారిని అనురాధ నేతృత్వంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి సందర్శించిన ఎంపీడీవో గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో స్లాబ్ నుండి నీరు లీకేజవుతున్న వాటిని పరిశీలించారు పరిశీలిస్తునే మరమ్మతులకు గురైన ప్రతిదాన్ని ఎస్టిమేట్లు వేయాలని స్థానికంగా ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ను ఆదేశించారు. అంతకు ముందు గ్రంథాలయ ఆవరణలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ పండతో పాటు ఎంఈఓ పద్మనాభం, ఈసి టి ఆదినారాయణరెడ్డి, బిటి నాయుడు, హై స్కూల్, యుపి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మహాలక్ష్మి, గోవిందరావు, నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జె జె ఎస్ ప్రతాప్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, స్వాతి, హైమ, రిడర్స్ ప్రియాంక, సాత్విక, గణేష్, సహాయకురాలు హేమలత, నలంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ సమతుల్యాన్ని పాటిద్దాం




**మెలియాపుట్టి, నవంబరు 15 (వార్త):** గ్రామాలలో ప్రతి ఒక్కరం మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాతావరణ సమతుల్యాన్ని పాటిద్దాం అని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా అన్నారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మెలియాపుట్టి మండలంలో గల నడసంద్ర గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, గ్రామాలలో బహిరంగ మలమూత్ర విసర్జనలు నిరోధించాలని, బాలికల విద్యను ప్రోత్సహించాలని, పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెరిగేందుకు కృషి చేయాలని వివిధ నినాదాలతో గ్రామంలో ర్యాలీ చేస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండగ తో పాటు కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహన్ రావు, నడసంద్ర సర్పంచ్ ప్రతినిధి సంతోష్ మజ్జి, ఎంఈఓ లు దేవేందర్రావు పద్మనాభం, ఏఈ గణేష్, ఏపీవో రవి, ఏపిఎం త్రినాధమ్మ, బిటి నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం



**మెలియాపుట్టి నవంబరు 15 (వార్త):** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామఅభివృద్ధి పనులకు సంబంధించి కావాల్సిన పనులను ఉపాధి హామీ పథకం ద్వారా తయారుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి బట్ మంజూరు కి కృషి చేస్తామని ఏపీఓ రవి అన్నారు. మండలంలో గల నడసంద్ర గ్రామంలో సర్పంచ్ ప్రతినిధి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ఏవైనా కొత్తగా చేయవలసిన రోడ్లు, డ్రైన్లుతో పాటు ఇంకా స్థానికంగా గ్రామస్తులకు కావలసిన పనులు ఏమైనా ఉన్నాయో తెలుసుకొని వాటి మంజూరు కొరకు ప్రభుత్వానికి వ్రాయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వారితోపాటు ఈసీ ఆదినారాయణ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, సర్పంచ్ ప్రతినిధి హరిచంద్ర సాములు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగరాజు, మెట్లు, గ్రామస్తులు తదితరులున్నారు.

## నిరుపేద వ్యక్తికి ఆర్థిక సాయం



**ఇచ్ఛాపురం,నవంబరు 15(వార్త):** కొఠారి పంచాయితిలో పత్రిపుట్టుగ గ్రామస్థుడు నర్తు నూకయ్య అనే వయోవృద్ధుడు కూలి పని చేసుకొని పూట గడిపే నిరుపేద కావడం ఆర్థిక స్థోమత సరిపోక, తినడానికి లేక ఇబ్బంది పడుతున్నారు. ఆ కుటుంబానికి జి ఎస్ హెల్పింగ్ ఫౌండేషన్ ద్వారా 4500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## కొండ శంకర్ పుట్టినరోజు వేడుకలు

**ఇచ్ఛాపురం,నవంబరు15(వార్త):** రాష్ట్ర తెలుగుదేశం బి సి సాధికారత సమితి చైర్మన్ కొండ శంకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పన భాస్కర్ రావు,ఆసి లీలా రాణి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

**పార్వతీపురం, నవంబరు15 (వార్త):** సివిల్స్‌లో ప్రిలిమ్స్, మెయిన్ పరీక్షలకు సంబంధించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని పార్వతీపురం జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి అప్పన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అభ్యర్థులు విద్యా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డు, 2ఫోటోలు దరఖాస్తుకు జతచేసి ఈనెల25వ తేదీలోగా దరఖాస్తును జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆర్‌సియం స్కూల్స్, రూం నెంబర్ 8, పార్వతీ పురం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఎదురు, పార్వతీపురం మన్యం జిల్లా వారికి సమ ర్పించాలని తెలిపారు. వివరాలకు 8500187124, 9701786751, 9160801497 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

## ఆంగ్ల అధ్యాపకులు సుబ్రహ్మణ్యంకు అరుదైన గౌరవం

**జి.సిగడాం, నవంబరు 15 (వార్త):** స్థానిక ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ఆంగ్ల అధ్యాపకుడు డీహెచ్ సుబ్రహ్మణ్యంకు అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 12 నుంచి 15 వరకు బెంగుళూరులో గల ప్రఖ్యాత క్రిస్ట్ యూనివర్సిటీలో జరిగిన 19వ అంతర్జాతీయ ఆంగ్ల భాషా సదస్సుకు అందిన వర్తమానం మేరకు ఈ సదస్సులో పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయిక్ తెలిపారు. ది ఎవెల్యూషన్ ఆఫ్ ఇంగ్లీష్ టీచర్స్ ఎట్ ది క్రాస్ రోడ్స్ అఫ్ చేంజ్ అనే అంశంపై పై సదస్సులో ప్రసంగించి పలువురి నుంచి ప్రశంసలు అందుకున్నట్లు ఆయన తెలిపారు. సుబ్రహ్మణ్యంకి అరుదైన గౌరవం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి ఏ రవిబాబు, జిల్లా ఆదర్శ పాఠశాల ఆదనపు సంచాలకులు శ్రీనివాసరావు. మండల విద్యాశాఖాధికారులు అరసాడ రవి, ముళ్లు శ్రీనివాసరావులు, ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్, పాఠశాల సిబ్బంది. జనసేన పార్టీ నాయకులు భూపతి అర్జున్ కుమార్ పాఠశాల పీఎంసీ కమీటీ చైర్మన్, సభ్యులు అభినందనలు తెలిపారు.



## పలాస డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

**పలాస, నవంబరు 15 (వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాతీయ గ్రంథాలయ 58వ వార్షికోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయంలో లభ్యమయ్యే పుస్తకాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థినీ-విద్యార్థులకు గ్రంథాలయంలో ఉన్న వివిధ పుస్తకాలను పఠించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి. నరసింహులు, డాక్టర్ వై. వెంకటలక్ష్మి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి. వెంకట రమణ, సైన్స్ విభాగాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ పట్నాయక్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలు పంపిణీ



**పలాస, నవంబరు 15(వార్త):** మొగిలిపాడు సచివాలయం పరిధిలో మొగిలిపాడు గ్రామం మరియు నెమలి నారాయణపురం , మొగిలిపాడుగ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0లో ఎంపికైన లబ్ధిదారులకి హౌసింగ్ మంజూరు పత్రం పంపిణీ కార్యక్రమం శనివారం చేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఇ ఎన్. చంద్రకుమార్ మాట్లాడుతూ ఎంపికైన లబ్ధిదారులు గృహ నిర్మాణం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆశయంతో ఈ పథకం ప్రవేశపెట్టిందో దానిని పూర్తి చేయాలని కోరారు. హౌసింగ్ నిర్మాణం పూర్తి చేసి, గృహప్రవేశాలు చేసినప్పుడే ఈ పథకానికి అర్థం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ తరుణ్ సాహు, వార్డ్ ఎమినిటీస్ సెక్రటరీ మనీషా పండ, 1వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ కుమ్మరి ఆత్మరావు, 1వ వార్డు టిడిపి అధ్యక్షులు బర్ల కృష్ణారావు, రెండో వార్డ్ అధ్యక్షులు కోల కళ్యాణ్, సీనియర్ నాయకులు బర్ల కృష్ణారావు, టిడిపి సోషల్ మీడియా కుమ్మరి శివాజీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## రాష్ట్ర పోటీలకు జిల్లా టెన్నికాయిట్ జట్లు

**పలాస, నవంబరు 15 (వార్త):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలాస క్రీడా మైదానంలో శనివారం జరిగిన 14 సంవత్సరాల లోపు బాలబాలికల టెన్నికాయిట్ ఎంపికలలో బాలుర విభాగంలో కె.జయంత్, యస్.చరణ్ రెడ్డి, కె.గౌతమ్, బి.జశ్వంత్, బాలికల విభాగంలో ఎన్.దివ్య, కె.బిందుమాధవి, కె.వసుంధర, టి.భువన ఎంపికయ్యారని రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ ఉపాధ్యక్షుడు పి.తవిటయ్య తెలిపారు. ఈ నెల 21, 22 తేదీలలో మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్ర పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రవికుమార్, జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లా సంతోష్ కుమార్, మల్లా భద్రయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, పి.క్రిష్ణారావు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా ఎమ్.దామోదర్, లండ.దిలీప్ వ్యవహరించారు.

## పదవులు కాదు.. పార్టీ శాశ్వతం

* పుష్కరకాలంగా సేవలు అందిస్తున్నా
* టీడీపీ నేత మాదారపు వెంకటేష్



**శ్రీకాకుళం, నవంబరు15 (వార్త):** పదవులు కాదని.. పార్టీ శాశ్వతమని టీడీపీ నేత మాదారపు వెంకటేష్ అన్నారు. 2013 నుంచి ఇప్పటి వరకూ తెలుగుదేశం పార్టీకి సేవలు అందించానన్నారు. టీడీపీ శ్రీకాకుళం నగర అధ్యక్షుడి ఉన్న తనకు పార్టీ నాయకులు, నగర ప్రజలు అండగా నిలిచి ఆదరించారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా మీ ఆదరణతో నిల బడగలిగానన్నారు. అధికారం, ప్రతిపక్షంలో ఉన్నా టీడీపీ జెండాను వదల్లేదన్నారు. తనకు అండగా నిలిచిన వారికి రుణపడి ఉంటానన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా 53 రోజులు అలుపెరగని న్యాయ బద్ధమైన పోరాటం చేశానన్నారు. తెలుగుదేశం పార్టీ యే నా జీవితం , పార్టీ పని నా పని అనుకుంటూ నిత్యం అదే తపన, ధ్యాసతో పార్టీ బలోపేతం కోసం అందరి సహకారంతో కలుపుకుంటూ నిస్వార్థంగా, నిబద్ధతతో పనిచేశానన్నారు. పార్టీ నగర అధ్యక్షునిగా పుష్కరకాలం పనిచేయడం ఆనందంగా ఉందని మాదారపు వెంకటేష్ తెలిపారు.

## నేడు హిందూ ధార్మిక మహా సమ్మేళనం

**శ్రీకాకుళం, నవంబరు15(వార్త):** ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ అధ్య క్షులు స్వామి శ్రీనివాసనందసరస్వతి ఆధ్వర్యంలో గారపేట ఆనందాశ్రమం వద్ద ఆదివారం హిందూ ధార్మిక మహా సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు తెలిపారు. హిందూ ధార్మిక సంస్థల ఐక్యతను పెంపొం దించడం, సాంస్కృతిక పునరుజ్జీవనం, హిందూ సంప్రదాయాల పరిరక్షణ వంటి అంశాలపై ఏర్పాటు చేసిన సమ్మేళనంలో స్వామీజీలు, పీఠాధిపతులు, వివిధ ధార్మిక సంస్థల నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు, అమృత ప్రవచనాలు, పీఠాధిపతులు అందిస్తారన్నారు.

## వైభవంగా ఆదిత్యుని కళ్యాణం

**అరసవల్లి, నవంబరు15(వార్త):** కార్తీక బహుళ ఏకాదశిని పురస్కరించుకొని ఆరోగ్య ప్రదాత ఉష,పద్మిని,ఛాయ సమేత సూర్యనారాయణ స్వామికి శనివారం కళ్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, ఆలయ అర్చకులు సందీప్ శర్మ, వేద పండితులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ కళ్యాణోత్సవాన్ని జరిపారు. ఆలయ కార్య నిర్వాహణాధికారి ప్రసాద్ పర్యవేక్షించారు.




# ఆరోగ్యకర సమాజానికి ప్రతినబూనాలి

* అంబేద్కర్ గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ వై.యశోదలక్ష్మి
* తామరపల్లి గురుకులంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర



**నరసన్నపేట, నవంబర్ 15 (వార్త):** ఆరోగ్యకరమైన సమాజానికి విద్యార్థులంతా ప్రతినబూనాలనీ అంబేద్కర్ గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ వై.యశోదలక్ష్మి పిలుపునిచ్చారు. నరసన్నపేట మండలంలోని తామరపల్లిలోని అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యశోద లక్ష్మి పాల్గొన్నారు. చేతులు శుభ్రం చేసుకోసుకునే విధానాన్ని ప్రత్యేక డెమో ద్వారా ఆంగ్ల అధ్యాపకురాలు బోని భవాని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బహిరంగ మలవిసర్జన, మూత్రవిసర్జన వల్ల కలిగే నష్టాలను ప్రిన్సిపాల్ ఆర్.వీ.కృష్ణతార వివరించారు. అనంతరం పరిశుభ్రత నిబద్ధత కొరకు డీసీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. శానిటరీ నాప్ కిన్స్ వినియోగం, పరిశుభ్ర వాతావరణంలో మరుగుదొడ్లు వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.రమణమ్మ, హెల్త్ సూపర్వైజర్ పి.కృష్ణవేణి, బి.ఇందిరాదుర్గ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


## నరసన్నపేటలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ జె.వదనగిరి ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలనీ తద్వారా ఆరోగ్యకరమైన సమాజానికి నాంది పలికే వారవుతారని చెప్పారు. ప్రిన్సిపాల్ పవన్ మరపట్ల సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. హ్యాండ్ వాష్ సెషన్ ప్రత్యేక డెమో ద్వారా అధ్యాపకులు దుగ్గివలస రాంప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. బహిరంగ మలవిసర్జన, మూత్రవిసర్జన వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం పరిశుభ్రత నిబద్ధతకు ప్రతిజ్ఞ చేశారు. శానిటరీ నాప్ కిన్స్ వినియోగం, పరిశుభ్ర వాతావరణంలో మరుగుదొడ్లు విని యోగం వంటి అంశాలపై అధ్యాపకులు ఎస్.ఎస్.ఎస్.నాగకుమారి, సురవరపు సత్యనారాయణ ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివరాం, ప్రసాద్, వేణుగోపాలరావు, సోమశేఖర్, డాక్టర్ మల్లేశు , శాంతారావు, హనుమంతు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.






## బీజేపీ పొందూరు మండల అధ్యక్షులుగా వెంకటఅప్పలనాయుడు



**శ్రీకాకుళం/పొందూరు, నవంబరు15(వార్త):** బీజేపీ పొందూరు మండల అధ్యక్షులుగా గొర్లె వెంకట అప్పలనాయుడిని జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు నియమించారు. అలాగే మండల కమిటీని కూడా ఎన్ను కున్నారు. పొందూరులో పూర్వ మండల అధ్యక్షులు లోలుగు సింహాచలం ఆధ్వర్యంలో ఈ ఎంపిక కార్యక్రమం జరి గింది. తొలుత బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి మండల కమిటీ కృషి చేయాలన్నారు. వెంకట అప్పలనాయుడు మాట్లాడుతూ అందరినీ కలుపుకొని పార్టీని ముందుకు తీసుకువెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కో కన్వీనర్ సురేష్ బాబు సింగ్, జిల్లా కార్యదర్శి పేరూరు శ్రీనివాసరావు, ఏపీ ఆర్‌టీఐ స్టేట్ కో కన్వీనర్ కిల్లి శ్రీరామ మూర్తి, ఆర్టీజెన్ జిల్లా కన్వీనర్ దుర్గాప్రసాద్, బలివాడ సత్యన్నారాయణ, మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం




**శ్రీకాకుళం, నవంబరు 15 (వార్త):** చల్లపేట, నాయి గ్రామాలలో నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థుల ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి కె.వేంకట ఉజ్వల్ మాట్లాడుతూ గ్రామా ల్లో వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నైరా కాలేజీ డీన్ డాక్టర్ జోగినాయుడు, కృషివిజ్ఞానకేంద్రం అధిపతి డా.కె.భాగ్యలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి పైలా నవీన్, ప్రోగ్రామ్ అధికారులు డా.గురుమూర్తి, డా.రవికుమార్, కళాశాల అధ్యాపకులు డా.సురేష్ కుమార్, డా.సీతారామ్, డా.రాజేంద్రకుమార్, డా.రాజేంద్రప్రసాద్, డా.పురుషోత్తం, డా.శార్వాణి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఆమదాలవలస, నవంబరు15(వార్త):** ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలోని బూర్జ, ఆముదాలవలస మండలాల్లో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలకు వైద్య ఖర్చులు, చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల పంపిణీ చేశారు. అర్హులైన ప్రతీ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కూన ప్రమీల తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## న్యాచురల్ ఫార్మింగ్‌లో ఏపీకి ప్రపంచ గుర్తింపు




**శ్రీకాకుళం, నవంబరు15(వార్త):** విశాఖపట్నంలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ భాగస్వామ్య సదస్సులో మాట్లాడిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ బలోపేతం ద్వారానే పారిశ్రామిక రంగం అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో 35 శాతం ప్రాథమిక రంగం నుంచే వస్తుందనడం ద్వారా వ్యవసాయ ప్రాధాన్యతకు మరోసారి నిదర్శనం లభించిందని చెప్పారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న విప్లవాత్మక మార్పులతో ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. తొమ్మిదేళ్ల క్రితం ముందుచూపుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన న్యాచురల్ ఫార్మింగ్, నేడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిందని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. విశాఖపట్నంలో రెండో రోజు ఘనంగా ప్రారంభమైన 30వ సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌తో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గొండు శంకర్, మామిడి గోవిందరావు, తదితరులు పాల్గొని సేవలు అందించారు. రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ సదస్సులో మాట్లాడుతూ దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, పెట్టుబడులకు అనుకూల వాతావరణం, సింగిల్‌డెస్క్ విధానం దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, పరిశ్రమలకు మరింత సహకారం అందించేందుకు తమ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. 30వ పార్టనర్ షిప్ సదస్సులో పాల్గొని విశేష సేవలందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెమెంటో అందజేసి ప్రశంసించారు.



## బిర్సాముండా జీవితం.. ఆదర్శప్రాయం

* బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు
* ఘనంగా బిర్సాముండా 150 జయంతి వేడుకలు
* బిర్సాముండా చిత్రపటానికి నివాళి




**శ్రీకాకుళం, నవంబరు15(వార్త):** బిర్సాముండా జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరి పురం తేజేశ్వరరావు అన్నారు. శ్రీకాకుళం బీజేపీ కార్యాలయంలో బిర్సాముండా 150వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బిర్సాముండా చిత్రపటానికి శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరి పురం తేజేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, తదితర నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తేజేశ్వరరావు మాట్లాడుతూ 1875 నవంబర్ 15 జార్ఖండ్‌లోని ఉల్నిహాతూ గ్రామంలో కర్మీముండా, సుగానా ముండా దంపతులకు బిర్సా ముండా జన్మించారన్నారు. మనదేశ స్వాతంత్ర్యం కోసం, ధర్మ సంస్కృతుల రక్షణ కోసం, వనవాసుల హక్కుల రక్షణ కోసం బిర్సాముండా అసమానమైన కృషి చేశాడన్నారు. ఛోటా నాగపూర్ ప్రాంతంలో వనవాసులలో చైతన్యం నింపారని తెలిపారు. ముండా తెగ ప్రజలను జాగృతం చేశారని తెలిపారు. బిర్సాముండా సాగించిన ఉద్యమం సత్ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ద్వారా వనవాసుల భూమి హక్కులు సంరక్షించబడేలా, వివాదాలు పరిష్కరించబడేలా చట్టాల రూపకల్పనకు మార్గం ఏర్పడిందన్నారు. క్రైస్తవ మతం మన మాతృధర్మానికి చెందినది కాదని పెద్ద ఎత్తున ప్రచారం చేశారన్నారు. తన ధార్మిక ప్రవచనాలతో బిర్సా ముండా వనవాసులలో అద్భుతమైన నవ చైతన్యాన్ని నింపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి, సెవ్వనా ఉమామహేశ్వరీ, పూర్వ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి గాంధీ, జిల్లా పదాధికారులు బైపల్లి రాజేశ్వరి, పైల కావ్య, బడే తాతారావు, రావాడ పురుషోత్తం, పూర్వ రాష్ట్ర కిషాన్ మోర్చా కార్య వర్గ సభ్యులు కిల్లి లక్ష్మణరావు, మండల అధ్యక్షులు చింతాడ భూషణరావు, గొల్లంగి ఆసిరినాయుడు, బీజేపీ నాయకులు మాడుగుల శ్రీనివాసరావు, సెవ్వనా వెంకటేశ్వరరావు, జగన్మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# బిడిమిలో వివేకానంద సేవా సంఘం వితరణ



**మందస, నవంబరు 15(వార్త):** మందస మండలంలోని రాంపురం పంచాయతీ బిడిమి ఎంపీపీ పాఠశాలలో స్వామి వివేకానంద సేవా సంఘం ఆర్థిక సహకారంతో విద్యార్థులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవా సంఘం తరఫున పాఠశాల విద్యార్థులకు, అంగన్ వాడీ విద్యార్థులకు పుస్తకాలు, అవసరమైన వస్తువులతో సహా ఒక కిట్ ని అందించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విలువలతో కూడిన విద్యను ప్రభుత్వ పాఠశాలలో నేర్చుకోవాలని ఎస్వీఎస్ఎస్ ప్రతినిధి భారతి కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సార భాస్కరరావు, ఎస్ఎంసీ చైర్మన్ తామాడ సుజాత, వైస్ చైర్మన్ భారతి, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, సహ ఉపాధ్యాయుని ఉదయశ్రీ, మహిళలు యువకులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వివేకానంద సేవా సంఘం ప్రతినిధి భారతిని పాఠశాల తరఫున సన్మానించారు.

# పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

## * నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన

**నరసన్నపేట/జలుమూరు, నవంబర్ 15(వార్త):** నరసన్నపేట మండలం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలని నరసన్నపేట నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పిలుపునిచ్చారు. శనివారం నరసన్నపేట మండలం జమ్మూ గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బగ్గు అర్చన, కలెక్టర్ చీపురు పట్టుకొని వీధులను ఊడ్చారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి నెలా 3వ శనివారం కచ్చితంగా ఈ కార్యక్రమం జరగాలన్నారు. రాష్ట్రంలోనే జిల్లాను పరిశుభ్రతలో అగ్రగామిగా నిలపాలన్నారు. ఇంటింటా నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. దానిలో తడి చెత్త, పొడి చెత్త వేరే చేయాల్సిన అవసరం ఉందన్నారు. చెత్త కుప్పలు లేని సమాజం తయారు చేయడమే మన లక్ష్యమన్నారు. శత శాతం ఓడీఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం మన బాధ్యత కావాలని అన్నారు. ముఖ్యంగా మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, గ్రామ అనుబంధ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ






కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లవానిపేట హైస్కూల్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**జలుమూరు, నవంబరు15(వార్త):** చల్లవానిపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. మండల అభివృద్ధి అధికారిని జే చిన్నమ్మడు పాల్గొని ఈ కార్యక్రమంవలన కలిగే ప్రయోజనం విద్యార్థులకు వివరించారు హైస్కూల్ నుండి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆమెతోపాటు ఈవో పి ఆర్ డి ఉమామహేశ్వరరావు ఎంఈఓలు మాధవరావు ప్రసాద్ రావు లు పంచాయతీ కార్యదర్శి ఎస్ మల్లేశ్వరరావు రెవెన్యూ అధికారి జె రాము ప్రధాన ఉపాధ్యాయురాలు నిర్మలాదేవి అంగన్వాడి కార్యకర్త కొండమ్మ పాల్గొన్నారు ముందుగా పాఠశాల ఆవరణలో మానవహారం నిర్వహించారు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణానికి సహకరించాలి

**ఇచ్ఛాపురం,నవంబరు 15(వార్త):** బూర్జపాడు పంచాయతీ డొంకురులో ప్రశాంత వాతావరణనికి గ్రామస్తులు సహకరించాలని పలాస ఆర్డివో వెంకటేష్, ఇంచార్జి డి ఎస్ పి లక్ష్మణ రావులు ఆదేశించారు. గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన కొట్లాట లో మొత్తం 8 మందికి గాయాలు అయ్యాయి. అందులో ఇద్దరికీ టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. మిగతా ఆరు మందికికి ప్రధమ చికిత్స చేసి డిశ్చార్చ్ చేశారు. చేపలు ఎండ బెట్టే విషయంపై ఇరు వర్గాలు మధ్య ఘర్షణ జరిగింది. డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరి, సీఐ చిన్నం నాయుడులు అందరూ కలసి డోంకురు గ్రామం వెళ్లి ఘర్షణ పడిన వారందరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇక పైన మత పరమైన ఘర్షణ లు దిగితే కేసులు పెడతామని, ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. మళ్ళీ సోమవారం నాడు మత పెద్దలు, గ్రామ పెద్దలతో పలాస ఆర్డివో ఆఫీస్ లో బైండోవర్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. అంతవరకూ ఘర్షణ పడిన వ్యక్తులు ప్రతి రోజు పోలీస్ స్టేషన్‌కి హాజరు అవ్వాలని ఆదేశించారు. ప్రస్తుతం గ్రామంలో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేసేవరకు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

# వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలి




**ఇచ్ఛాపురం,నవంబరు 15(వార్త):** పురపాలక సంఘం పరిధిలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు."వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత" అను అంశంపై విద్యార్థులకు కమిషనర్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ ప్రాథమిక పాఠశా, బెల్లుపడ విద్యార్థులు మరియు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు కలిసి గాంధీ జంక్షన్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ , ప్రధానోపాధ్యాయులు పొన్నాడ శిరీష, ఉపాధ్యాయులు, సచివాలయ పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సైన్స్ ఏఐ ఎగ్జిబిషన్



**ఇచ్ఛాపురం,నవంబరు 15(వార్త):** జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లోబాలల దినోత్సవం , మీనా బజార్, సైన్స్ ఏఐ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సీఈవో సెక్రటరీ జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిలుగా తహసిల్దార్ వెంకట్రావు, ఎంఈఓ కే అప్పారావు, హైకోర్టు న్యాయవాది ఎన్ విశ్వనాథ్, హిందీ భాష పండితులు ఎల్ చిరంజీవి లు పాల్గొన్నారు. అనంతరం మీనా బజార్ పేరిట నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. విద్యార్థులు వివిధ రకాల వంటలతో, రుచులతో ఫుడ్ స్టాల్స్ నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఏఐ ఎగ్జిబిషన్ ను కూడా అతిథులు ప్రారంభించారు. సుమారు 30 కి పైగా మోడల్స్ ను విద్యార్థులు అత్యద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు అన్ని మోడల్స్ ను అతిథులకు వివరించారు. అతిథులు విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఉత్తమ సైన్స్ మోడల్స్ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ బి పండా మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయదాసుల్తానా, ట్రాన్స్ పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# కోటి సంతకాలపై సమీక్ష

**ఇచ్ఛాపురం,నవంబరు 15(వార్త):** ఎంపీపీ కార్యాలయంలో కోటి సంతకాల కార్యక్రమంపై జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, మండల పార్టీ ప్రెసిడెంట్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వ వివేకానంద రెడ్డి, కారింగి మోహనరావు, మండల సర్పంచులు, ఎంపీటీసీ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 20 కేజీల గంజాయితో ఇద్దరు అరెస్ట్



**నరసన్నపేట/జలుమూరు, నవంబర్ 15(వార్త):** నరసన్నపేట ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం రాత్రి మడపాం టోల్గేట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో తపన్ కుమార్ మహంతి, త్రిలోచన ముదలి ఇద్దిరి నిందితులను అదుపులోకి తీసుకొని.. వారి వద్ద నుంచి 20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేశామని, ఒడిశా-బెంగళూరుకు గంజాయిని తరలిస్తుండగా పట్టుబడినట్లు సీఐ శ్రీనివాసరావు మీడియాకు చెప్పారు.

# 13కిలోల గంజాయి స్వాధీనం



**పలాస, నవంబరు 15 (వార్త):** 13 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ సీఐ సూర్య నారాయణ తెలిపారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన సపాన్ కుమార్ బాబర్తా శనివారం ట్రాలీ బ్యాగ్‌తో పర్లాఖిమిడి నుండి బస్సులో పలాసకు వచ్చి రైల్వేస్టేషన్‌కు తీసుకు వెళుతుండగా పట్టుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేశామన్నారు.

# బీహార్‌లో ఎన్‌డిఏ విజయం పట్ల సంబరాలు



**ఇచ్ఛాపురం,నవంబరు 15(వార్త):**బీహార్ లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గతం కన్నా ఎక్కువ స్థానాలు లో గెలిచి ఘన విజయం సాధించిన సందర్భంగా ఇచ్ఛాపురం బీజేపీ ఆధ్వర్యంలో ఘన విజయాన్ని బస్టాండ్ కూడలి వద్ద ఆనందోత్సవాళ్ళతో సంబరాలు జరుపుకొన్నారు. అందరికి స్వీట్స్ పంచుతూ బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కోశాధికారి వల్లంపాటి కృష్ణ ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంగి లక్ష్మి, బీజేపీ పట్టణ అధ్యక్షులు సాలిన ఢిల్లీ, రామూర్తి, ఆనంద్, సిమ్మయ్య, ఎర్రయ్య, జోగారావు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలపై కేసుల నమోదు



**నరసన్నపేట/జలుమూరు, నవంబరు15(వార్త):** పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య, నరసన్నపేట, జలుమూరు ఎంపీపీలతో సహా 32 మంది వైసిపి నేతలపై ఎస్సై సిహెచ్ దుర్గాప్రసాద్ కేసు నమోదు చేశారు. ఈ నెల 12వ తేదీన ఎటువంటి అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహించారని, నోటీసులు ఇచ్చినప్పటికీ ర్యాలీని కొనసాగించారని ఆయన తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరుగుతోంది.

# 30 వరకు ఎల్సీడీసీపై ప్రత్యేక సర్వేపై సమావేశం



**జలుమూరు, నవంబర్ 15(వార్త):** జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్య అధికారిణి సంధ్య ఆధ్వర్యంలో ఎల్సీడీసీ సర్వేపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ స్థాయిలో ఈ నెల 17 నుంచి 30 వరకు ఇంటింటా సర్వే చేపట్టాలన్నారు. ప్రతి ఆశా రోజుకి 20 ఇళ్లు సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ సర్వేలో లెప్రసీ అనుమానితులను గుర్తించి పీహెచ్సీకి తెలపాలన్నారు. సమావేశంలో ఎస్ఓ చిన్న రాజులు, హెచ్వీ లలితాంబ, చిన్నారావులు పాల్గొన్నారు.

# బైరిపురంలో అయ్యప్ప ఆరాధన పీఠం




**ఇచ్ఛాపురం,నవంబరు 15(వార్త):**కవిటి మండలం బైరిపురం గ్రామం అయ్యప్ప సన్నిధిలో అయ్యప్ప ఆరాధన పీఠం పెంట శ్రీనివాస్ శర్మ గురు స్వామి, సనపల శ్రీనివాస్ స్వామి, సప్ప గోపాల్ స్వామి, మార్పు ప్రసాద్ స్వామి, కె. వెంకట్రావు స్వామి, గోపి గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. 33 మంది అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో మాలను ధరించి రోజువారి 41 రోజు దీక్షలో రోజు ఉదయం సూర్యోదయానికి ముందు,సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత. స్నానాలు చేసి అయ్యప్ప విభూతి దారణలతో అయ్యప్ప భక్తులు స్వామియే శరణమయ్యప్ప అంటూ. 108 అష్టోత్తరాలతో జపం చేస్తూ అయ్యప్ప సంకల్పం చేస్తూ అయ్యప్ప పీఠం మీద ధరించిన దేవుని పటాలు శ్రీ సిద్ధి వినాయక. సుబ్రహ్మణ్యస్వామి, వెంకట రమణ మూర్తి, ఆంజనేయ స్వామి. దుర్గామాత అయ్యప్ప దేవా మణికంఠ పేరుపేరునా సంకల్పాలు. చేస్తూ శుక్రవారం నాడు స్వామియే శరణం అయ్యప్ప అంటూ పడిపూజ ని ఘనంగా నిర్వహించారు. స్వాములు 41 రోజు దీక్ష పూర్తి చేస్తూ. అయ్యప్ప ఆరాధన పీఠం వద్ద ఇరుముడిలు ధరించి. శబరి కొండకి గురుస్వామితో అయ్యప్ప దర్శనం చేసుకుంటారు.

# శ్రీముఖలింగం మోడల్ పాఠశాలకు ప్రథమ బహుమతి



**జలుమూరు, నవంబరు15(వార్త):**బాలల దినోత్సవం పురస్కరించుకుని జలుమురు మండలం అల్లాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో శ్రీముఖలింగం మోడల్ స్కూల్‌కు ప్రథమ బహుమతి లభించగా.. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యా శాఖ అధికారి బి. మాధవరావు 2500 నగదును అందజేశారు. ద్వితీయ బహుమతిగా జలుమూరు ప్రైమరీ స్కూల్‌కు లభించిందని ఎంఈవో తెలిపారు.

# వ్యాసరచన పోటీల్లో సత్యసాయి విద్యావిహార్ విద్యార్థుల విజయకేతనం



**పలాస, నవంబరు 15 (వార్త):** సత్యసాయి బాబావారి శతవర్ష జయంతి వేడుకలు పురస్కరించుకొని శ్రీ సత్యసాయి సేవాసంస్థలు ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంగ్ల, తెలుగు భాషలో రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు డ్యూటీ ఈజ్ గాడ్ అనే అంశంపై నిర్వహించగా శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామక్రిష్ణపురంలో 8వ తరగతి చదువుతున్న కుమ్మరి విజయ్ రాష్ట్ర స్థాయిలో తెలుగుభాషలో తృతీయ స్థానము కైవసం చేసుకున్నాడు. 10వ తరగతి చదువుతున్న బల్ల సిద్ధిక ఆంగ్ల భాషలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. వీరిద్దరిని శ్రీ సత్యసాయి విద్యావిహార్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో మానవతా విలువలతో కూడిన విద్యతో పాటుగా ఆధ్యాత్మిక విద్య, యోగా, కరాటే, వ్యక్తిగత వికాస తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి మాట్లాడుతూ వీటన్నిటితో పాటు ముఖ్యంగా ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామి శ్రీనివాస్, తాలసు శ్రీను, ఉపాధ్యాయులు అనుదీప్, మురళీ, సాంబమూర్తి, దాలేటి, సంగీత, దంతేశ్వరీ, మమతా పాల్గొన్నారు.

# శాంతినికేతన్‌లో బాలల దినోత్సవ వేడుకలు



**ఇచ్ఛాపురం,నవంబరు15(వార్త):**శాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బాలల దినోత్సవం జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు వైభవంగా జరిగింది. ఈ సభకు స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి అధ్యక్షత వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్రికెట్, కబడ్డీ, ఖో ఖో, మ్యూజికల్ చైర్, ఏక్ మినిట్, వ్యాసరచన పోటీలు లపై పోటీలు నిర్వహించి విజేతలకు స్కూల్ సెక్రటరీ డి. ఇందిరా రెడ్డి బహుమతులను అందజేశారు. విద్యార్థులు వేసిన పిరమిడ్స్, కోలాటం, భరతనాట్యం, నృత్యాలు అందరినీ బాగా అలరించింది. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కే.సి. పూరి ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శంకర్, రోజా, శ్రీధర్, రవి, పద్మజ, రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, శాంతి, మీనా, స్నేహ, పార్వతి, ప్రమీల, సరోజినీ, ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియా సెక్రటరీ డి. హర్ష వర్ధన్ రెడ్డి యస్. పి. యల్స్ జిహారిక, యువశ్రీ పాల్గొన్నారు. అలాగే బాలల దినోత్సవంసందర్భంగా ఉపాధ్యాయిని అనూష పట్నాయక్ ఆధ్వర్యంలో కొత్త వీధిలో వీధిలో గల పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్ చే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్ర నాథ్, వాసంతి, కృష్ణ చంద్ర తో పాటు కొత్త వీధి యువత అశోక్ కుమార్ పండా, లింగ, దొరా, పూర్ణ చంద్ర, కాళ్ల అర్జునుడు, పాల్గొన్నారు. రవీంద్ర భారతి స్కూల్ లో ప్రిన్సిపాల్ గెదల కన్నం నాయుడు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఎయిర్పోర్ట్‌తోనే ఉద్దానం అభివృద్ధి

**పలాస, నవంబరు15 (వార్త):** ఎయిర్పోర్ట్‌తోనే ఉద్దానం అభివృద్ధి చెందుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వెల్లడించారు. ఉద్దాన అభివృద్ధికి శ్రీకాకుళం జిల్లాలో కొత్త ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఎంఓయు కుదిరిందన్నారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌కు ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఈ ఒప్పందం జరిగిందన్నారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వల్ల ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి, పర్యాటక రంగం వృద్ధికి దోహదం చేస్తుందని సిఎం తెలిపారని ఎమ్మెల్యే చెప్పారు. ఎయిర్పోర్ట్ నిర్మాణంతో యువతకు ఉపాధి అవకాశాలతో పాటు ఉద్యోగాలు అవకాశాలు కూడా ఉన్నాయని చెప్పారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే యువత అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546